ప్రజాశక్తి

గురువారం 29 జూన్ 2023 8 పేజీలు



తిరుపతి

చిత్తూరు

విజయ డెయిరీ వ్యవస్థాపకుడి విగ్రహం తొలగింపు

2లో

అంతరాలు పోవాలంటే ఆయుధం విద్యే..!

'అమ్మఒడి' సభల్లో మంత్రులు, కలెక్టర్ల ఉద్ఘాటన

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్/ గూడూరు టౌన్

'సమాజంలో అంతరాలు పోవాలంటే ఆయుధం విద్యే' అని డిప్యూటీ సిఎం నారాయణస్వామి, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఉద్ఘాటించారు. తల్లిదండ్రులకు విద్య భారం కాకూడదని 'అమ్మఒడి' కార్యక్రమాన్ని సిఎం జగన్మోహన్‌రెడ్డి రూపొందించినట్లు చెప్పారు. చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలోనూ, తిరుపతి జిల్లా గూడూరు పాఠశాలలోనూ నాలుగో విడత 'అమ్మఒడి' కార్యక్రమాన్ని ప్రారంభించారు.

చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీసిఎం



అమ్మఒడి చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణ స్వామి

నారాయణస్వామి మాట్లాడుతూ జిల్లాలోని 1,52,542 మంది తల్లుల ఖాతాలకు రూ.228.81 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి అటవీ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్తూరు ఎంపి

గూడూరులో చెక్కులు అందిస్తున్న ఎంఎల్ఎ వరప్రసాద్, కలెక్టర్ వెంకటరమణారెడ్డి

ఎన్.రెడ్డెప్ప, జడ్‌పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, కలెక్టర్ సగిలి షన్మోహన్, మేయర్ అముద, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్, రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ ఛైర్మన్ మురళీధర్, జడ్‌పి మహిళా స్థాయి సంఘ ఛైర్మన్ భారతి, డిఇఒ విజయేంద్రరావు, సమగ్ర శిక్ష ఎపిసి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలో విద్య కోసం చేసే ప్రతి కార్యక్రమం ద్వారా 20 సంవత్సరాల అనంతరం నేటి విద్యార్థులు కలెక్టర్లుగా, ఎస్‌పిలుగా ఉన్నతస్థానాల్లో స్థిరపడే అవకాశం ఉందన్నారు. ఇంగ్లీష్ మీడియం ద్వారా ప్రపంచ స్థాయిలో పోటీలను తట్టుకుని నిలబడతారన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్హత ఉండి అమ్మఒడి నగదు లబ్ది చేకూరనట్లైతే

2లో



(మొదటి పేజీ తరువాయి)

అంతరాలు పోవాలంటే ఆయుధం విద్యే..!

స్పందన ద్వారా సమస్యను తెలియజేసినా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

గూడూరు టౌన్ : విద్య ద్వారానే సమాజంలో అసమానతలు దూరం అవుతాయని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చి అనేక పథకాలు అందిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ వెల్లడించారు. బుధవారం గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జగనన్న అమ్మఒడి కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే , తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి, ఎమ్మెల్సీలు మేరిగ మురళి, బల్లి కళ్యాణ్ పాల్గొన్నారు. వీరికి విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ విద్య ఎంతో అవసరమని, విద్య ఉంటే ఏదైనా సాధించవచ్చని సాధారణ కుటుంబంలో జన్మించి తాను కలెక్టర్ స్థాయికి విద్య ద్వారా అయ్యానని గుర్తు చేశారు. ఎవరికి రానటువంటి ఆలోచనలతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, క్వాలిఫైడ్ టీచర్లు విద్యను బోధిస్తారని అన్నారు. విద్యార్థులకు కావాల్సిన యూనిఫాంలు, నోట్ బుక్స్ అన్ని ఉచితంగా అందిస్తున్నారని, వీటన్నిటిని వినియోగించుకొని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ విద్య ద్వారానే అభివద్ధి సాధ్యమవుతుందని గుర్తించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను పనులకు పంపించుకుండా పాఠశాలలకు పంపించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు. చేయడం జరిగిందని, వీటన్నిటిని సద్వినియోగం చేసుకొని పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్సీలు మేరిగ మురళి, బల్లి కళ్యాణ్ మాట్లాడుతూ విద్యారంగంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ఇంతవరకు ఎవరు తీసుకు రాలేదని, ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆయన కోరికను విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి, డీఈఓ శేఖర్, డిప్యూటీ డిఇఓ శివ ప్రకాష్ రెడ్డి, ఎం.ఈ.ఓ దేవరాజులు రెడ్డి, నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, బత్తిని విజయకుమార్, గోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

సిఎం ప్రయాణించే మార్గాలు పరిశుభ్రం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 4వ తేదీన జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ఉన్న నేపథ్యంలో సిఎం ప్రయాణించే మార్గాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇందుకు అవసరమైన పనులు వేగవంతం చేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ నగరపాలక అధికారులను ఆదేశించారు. కమిషనర్ బుధవారం ఉదయం గిరింపేట రోడ్డు, గంగినేని చెరువు కట్ట తదితర ప్రాంతాల్లో జరుగుతున్న శుభ్రత, రోడ్ల మరమ్మతు పనులను తనిఖీ చేశారు. గిరింపేట రోడ్డులో రిలయన్స్ మార్ట్ ఎదురుగా ముళ్లపొదలు తొలగించాలని, ప్లెక్సీలు, బ్యానర్లు ఉండరాదని, రహదారుల పైకి పశువులు రాకుండా కట్టడి చేయాలన్నారు. గంగినేని చెరువు కట్ట పొడవునా కమిషనర్ పరిశీలించి చేపట్టాల్సిన చర్యలపై ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ప్రధానంగా కట్టపై దెబ్బతిన్న ఫుట్‌పాత్‌ను బాగు చేయాలని, రోడ్డుకు మరమ్మతులు వేగంగా చేపట్టాలన్నారు. కట్టకి ఇరువైపులా ముళ్లపొదలు పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. కట్టపై ఉద్యానవనం నిర్వహణ తీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకనాథం, నరసింహ పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యత : జడ్పీ ఛైర్మన్


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఏ రాష్ట్రం లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జిల్లా పరిషత్ అధ్యక్షులు గోవిందప్ప శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా ప్రజాపరిషత్ సమావేశం హాల్‌లో జడ్పీ వైస్‌చైర్మన్ ధనంజయ రెడ్డి, జెడ్పి సీఈఓ ప్రభాకర్ రెడ్డితో కలిసి నిర్వహించిన జిల్లా ప్రజాపరిషత్ స్థాయి సంఘం సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వం పెంచడానికి 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు అనే కార్యక్రమం ద్వారా వారికి నగదు, మెరిట్ సర్టిఫికెట్‌తో పాటుగా మెడల్స్‌ను అందజేయడం జరిగిందని తెలిపారు. ఖరీఫ్‌కు సంబంధించి అవసరమైన వేరుశెనగ విత్తనాలు రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీ రాజ్‌శాఖ ద్వారా జిల్లాలో 524 సచివాలయాల భవనాలకు గాను 320 భవనాలు పూర్తి అయ్యాయని, 191 పురోగతి ఉన్నాయని, 8 ఇంకా మొదలు పెట్టలేదని తెలిపారు. అలాగే 506 రైతు భరోసా కేంద్రాలకు గాను 296 పూర్తిచేయడం జరిగిందని, 200 పురోగతిలో ఉన్నాయని, 8 ఇంకా మొదలు పెట్టలేదని, వైఎస్సార్ ఆరోగ్యకేంద్రాలు, 351 గాను 116 పూర్తి చేయడం జరిగిందని 9 ఇంకా మొదలు పెట్టలేదని తెలిపారు. గ్రామ సచివాలయాలు సెప్టెంబర్ 30నాటికి పూర్తిచేయడం జరుగుతుందని,రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలు 31 డిసెంబర్ నాటికి పూర్తి చేయడం జరుగుతుందని ఎస్ఈపిఆర్ తెలిపారు. జిల్లా గ్రామనీటి సరఫరా శాఖ ద్వారా జిల్లాలో జలజీవని మిషన్ కింద 9337 పనులకు గాను 2497 పనులు పూర్తి చేయడం జరిగిందని, 2415 పనులు పురోగతిలో ఉన్నాయని, 3995 పనులు ప్రారంభించవలసి ఉందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ ద్వారా 1741 గాను 416 పూర్తి చేయడం, 943 పురోగతిలో ఉన్నాయని, 374 మొదలు పెట్టవలసి ఉందని ఎస్ఈ తెలిపారు. డిఆర్డీఏ ద్వారా జిల్లా వైఎస్సార్ పింఛన్ల ద్వారా 2,67,797 మందికి వివిధ రకాల పింఛన్లుకు రూ.794.50కోట్లును ప్రతినెలా 1వ తేదీన ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయడం జరుగుతోందని, వైఎస్సార్ చేయూత, ఆసరా, బీమా, సున్నా వడ్డీ, జగనన్నతోడు, బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి, బియ్యం సియులు, హౌస్ లోన్సు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, సీడ్ క్యాపిటల్ వంటి పథకాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివద్ధి చేయడం జరుగుతుందని డిఆర్డీఏ పిడి తెలిపారు. జిల్లా నీటి యజమాని సంస్థ ద్వారా జిల్లాలో 2023-24 సంవత్సరానికి సంబంధించి 2.01 కుటుంబాలకు 63.82 లక్షల పని దినాలు కల్పించి రూ.162.02 కోట్లు వేతనాలు అందజేయడం జరిగిందని డ్వామా పిడి తెలిపారు. ఉద్యాన, వ్యవసాయ, చెరుకు, మల్బరీ, పశు గ్రాస పంటలకు నీటి వసతిగల రైతులకు 100 శాతం మైక్రో ఇరిగేషన్ ఆములు చేయడం జరిగిందని, 5 ఎకరాల కంటే తక్కువ ఉన్న సన్న చిన్న కారు రైతులకు 90శాతం , 5 ఎకరాల నుండి 10ఎకరాల రైతులకు 70శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పీడీలు డిఆర్డిఏ, డ్వామా, హౌసింగ్, తులసి గంగాభవాని, పద్మనాభం, పంచాయతీరాజ్ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, వయోజన విద్య శాఖ డిడి నాగేశ్వర్ రెడ్డి, జిఎండిఐసి కష్ణ కిషోర్, డిఏఓ మురళి కష్ణ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రభాకర్, ఉద్యానశాఖ డిడి మధుసూదన్ రెడ్డి, అధికారులు సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలపై

1 నుంచి దశలవారీ పోరాటాలు : సిఐటియు

ప్రజాశక్తి- కుప్పం: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలపై జరిగే దశలవారి పోరాటాలను జిల్లాలో అన్ని మున్సిపాలిటీల్లో కార్మికులు జయప్రదం చేయాలని బుధవారం కుప్పం మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం పిలుపునిచ్చింది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేంద్రన్, ఉపాధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్న వాటిల్లో కీలకపాత్ర పోషిస్తున్నది వీరే అన్నారు. మున్సిపల్ కార్మికులకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనేక మున్సిపాలిటీలో ఈఎస్ఐ, పీఎఫ్ అమలు కావడం లేదన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పని చేసిన మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. మహిళా కార్మికులు ఎక్కువమంది పనిచేస్తున్న మున్సిపాలిటీల్లో వేధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులు సమస్యలు, క్లాప్ డ్రైవర్ల సమస్యలు, ఉద్యోగుల సమస్యలు అన్నీ కూడా పరిష్కారం చేయడానికి జులై 1 నుంచి జరిగే దశలవారి ఆందోళన కార్యక్రమాల్లో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు, మున్సిపాలిటీలో నిరసన దీక్షలు, కలెక్టరేట్ వద్ద ధర్నాలు, రాష్ట్రదీక్షలు, ఛలో విజయవాడ కార్యక్రమాలలో కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశానికి మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు గోవిందరాజు అధ్యక్షత వహించారు. మంజుల, వెంకటేష్ లతో కార్మికుల పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి : జడ్పీ ఛైర్మన్

ప్రజాశక్తి- వికోట: రాష్ట్రంలో ప్రభుత్వ బడులు బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని పత్రపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రభుత్వం తరఫున పురస్కారాలను అందజేశారు. ప్రథమ బహుమతి నందిని, ద్వితీయ బహుమతి పిసి.హర్షిత, తతీయ బహుమతి ఎల్.జ్యోతిలకు బహుమతులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ బడులను ప్రైవేటుకు దీటుగా అన్ని విధాల అభివద్ధి చేస్తుందన్నారు. జిల్లాలో ఎక్కడ లేనివిధంగా వి.కోట మండలంలో 100 పాఠశాలలను నాడు-నేడు కింద ఆధునికరిస్తున్నట్లు తెలిపారు.

ఇంటర్ అర్హతతో ఐటి ఉద్యోగాలు: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఇంటర్మీడియట్ అర్హతతో ఐటి ఉద్యోగావకాశాలు కల్పనపై విద్యార్థులు తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. బుధవారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో హెచ్‌సిఎల్ కంపెనీ టెక్‌బి ప్రోగ్రాంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు డిఆర్డిఏ, ఏపి స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ శాఖలతో కలసి హెచ్‌సిఎల్ టెక్‌బిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు వివిధ రంగాలలో స్థిరపడాలనుకుంటారని, ఐటీ రంగంలో స్థిరపడాలనుకునే వారు అతితక్కువ ఖర్చుతో హెచ్‌సిఎల్ కంపెనీ వారి ద్వారా ట్రైనింగ్ పొంది ఉద్యోగాలను పొందవచ్చునని తెలిపారు. హెచ్‌సిఎల్ కంపెనీలో ప్రవేశాల కొరకు వారు నిర్వహించే రాత పరీక్షల ద్వారా అర్హత పొంది, ఒక సంవత్సరం ట్రైనింగ్ పూర్తి చేసుకున్న తర్వాత నేరుగా ఐటి ఉద్యోగాలను సంపాదించుకోవచ్చు అని అన్నారు. ఇందులో ఒక నెల ప్రత్యక్షంగా ట్రైనింగ్ క్లాస్‌లు, 5నెలలు వర్చువల్ క్లాస్‌ల ద్వారా మొత్తం 6 నెలలు ట్రైనింగ్ అనంతరం 6 నెలల ఇంటర్న్‌షిప్ పూర్తి చేయవలసి ఉంటుందని ట్రైనింగ్ అనంతరం హెచ్‌సిఎల్ ఉద్యోగస్తులుగా కొనసాగవచ్చని తెలిపారు. జిల్లాలో మొదటి విడతగా 200మంది విద్యార్థులకు ఈ అవకాశం ఇవ్వడం జరుగుతుందని, ఈ ప్రక్రియ ప్రతి 6నెలలకు ఒకసారి ఉంటుందని తెలిపారు. డిఆర్‌డిఏ పిడి తులసి, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి గుణశేఖర్ రెడ్డి, డీఈఓ విజయేంద్ర రావు, ఆర్ఐఓ రమేష్, డీఐఈఓ దయానంద రాజు, సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్ డిడిలు రాజ్యలక్ష్మి, రబ్బానీ బాష, సెట్విన్ సీఈఓ మురళికష్ణ, హెచ్‌సిఎల్ డైరెక్టర్ సుందర రామన్, హెచ్‌సిఎల్ సౌత్‌జోన్ అధినేత రాజేష్, ప్రభుత్వ, ప్రైవేటు , కెజిబివి కళాశాలల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

పతనమవుతున్న 'మామిడి'

- పట్టించుకోని అధికారులు - నష్టపోతున్న రైతన్నలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మామిడి ధర రోజురోజుకు పతనం అవుతుండడం పట్ల రైతుల్లో నిరుత్సాహం అధికమవుతోంది.. జిల్లా అధికారులు ర్యాంప్ యాజమాన్యం గతంలో సమావేశాన్ని నిర్వచించి రూ.20లుగా ధర నిర్ణయించారు. అప్పట్లో మామిడికోతకు సిద్ధంగా లేనప్పుడు నిర్ణయించిన ధరలో సగం వంతైన ఇప్పటివరకు చెల్లించలేదు. బుధవారం మార్కెట్‌లో కేజీ రూ.8ల వరకు కొనుగోలు చేస్తుండటంతో జిల్లా అధికారులు నిర్ణయించిన ధరలో సగం కూడా ఇది వరకు అమలు కాకపోవడంతో రైతన్నలు ఆశలు అడియాశలైనాయి. మామిడి గుజ్జు పరిశ్రమ యాజమాన్యం, ప్రజాప్రతినిధులు కుమ్మక్కై మామిడి రైతులను కోల్కోలేని పరిస్థితులకు నట్టేస్తున్నారు. మామిడికాయలను ర్యాంపు వద్దకు తరలించగా ఏవేవో సాకులు చెప్పి వారి ఇష్టానుసారంగా ధరలు నిర్ణయిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలుచేపట్టి మామిడి బోర్డు ఏర్పాటు చేయాలని మామిడి ధరను నిర్ణయించిన ధరకు కొనాలని పలువురు రైతులు కోరుతున్నారు.

విజయ డెయిరీ వ్యవస్థాపకుడి విగ్రహం తొలగింపు

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్: చిత్తూరు విజయ డెయిరీ వ్యవస్థాపకులు ఎన్‌పి వీరరాఘవులు నాయుడు విగ్రహాన్ని బుధవారం తొలగించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్తూరు పర్యటన నేపథ్యంలో విగ్రహాన్ని తొలగించి ఆ విగ్రహానికి వస్త్రాన్ని కప్పి ఒక మూలన పడేశారు. తర్వాత కొద్దిసేపటికి ఆ విగ్రహాన్ని ట్రాక్టర్‌పై తరలించారు. విజయ డెయిరీని అమూల్ సంస్థకు 99 ఏళ్లపాటు లీజుకి ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. సీఎం చేతుల మీదుగా భూమి పూజ చేయించాలని ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే వ్యవస్థాపకుల కుటుంబ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకుండా విగ్రహాన్ని తొలగించడం గమనార్హం. చరిత్ర ఉన్న విజయ డెయిరీ వ్యవస్థాపకులను అవమానపరిచేలా విగ్రహ తొలగింపు ఘటన ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గుండె చెరువైన బోనుపల్లె

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

రోడ్డున పడ్డ భార్యా, పిల్లలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: విధి వెక్కిరించడమంటే ఇదేనేమో..!! మూడుముళ్ల బంధంతో నూరేళ్ళు తోడుగా ఉంటానని బాస చేసిన భర్త తాను బతికుండగానే ఐదోతనాన్ని లాక్కెళ్ళాడంటూ బోరున విలపిస్తున్న భార్య ఓ వైపు.. పాడె పై తండ్రి శవం, ఆయన మృతదేహంపై గుండెలవిసేలా రోదిస్తున్న తల్లి.. అయినా ఏం జరిగిందో తెలియని పసికందుల అమాయక చూపులు ఇంకో వైపు. చావింట ఈ విషాదదృశ్యాలు చూసి కన్నీటి పర్యంతమైంది బోనుపల్లి. వివరాల్లోకి పోతే... తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం బోనుపల్లికి చెందిన కట్టుబోయిన వెంకటేష్ (మమ్మయ్య), గోపెమ్మకు నలుగురు సంతానం. ముందు ముగ్గురు ఆడపిల్లలు పుట్టగా నాలుగో సంతానంగా వెంకటేష్ (24) జన్మించాడు. ముగ్గురు అక్కల మధ్య ఒక్కడే మగబిడ్డ కావడంతో అల్లారు ముద్దుగా పెంచుకున్నారు గోపెమ్మ దంపతులు. ఈక్రమంలో నాలుగేళ్ల కిందట మేనమామ కూతురు శ్రావణితో వెంకటేష్‌కి వివాహం జరిపించారు. వీరికి కూతురు జమున (3), శ్రీను (11 నెలలు) జన్మించారు. ఈ నేపథ్యంలో మద్యానికి బానిసైన తన స్నేహితుడి చేత తాగుడు మాన్పించేందుకు మంగళవారం ఏర్పేడు మండలంలోని ఒసూరమ్మ దేవాలయానికి ద్విచక్రవాహనంలో వెళ్ళాడు వెంకటేష్. తిరిగి వస్తుండగా శ్రీకాళహస్తి మండలం రామాపురం మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి కిందపడ్డాడు. ఈప్రమాదంలో వెంకటేష్ తలకు తీవ్రగాయాలు కాగా అత్యవసర వైద్యానికి తిరుపతికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో దుర్మరణం చెందాడు. వెంకటేష్ మరణ వార్త విని బోనుపల్లిలో విషాదం అలుముకుంది. పోస్టుమార్టం అనంతరం వెంకటేష్ మృతదేహాన్ని బుధవారం స్వగ్రామానికి తీసుకురాగా ఊరు మొత్తం అక్కడికి చేరి బోరున విలపించింది. భార్యా పిల్లలు అచ్చటా.. ముచ్చటా తీర్చకనే నువ్వు అర్ధాంతరంగా పోతే వాళ్ళ గతేంటంటూ చనిపోయిన వెంకటేష్‌ను నిందిస్తూ బంధువులన్న మాటలు చూపరుల చేత కంటతడి పెట్టించాయి. ఏ దిక్కు లేకుండా రోడ్డున పడ్డ శ్రావణిని ప్రభుత్వం ఆదుకోవాలని అర్థించడం బాధాకరం.

మృతుడు వెంకటేష్ (ఫైల్‌పోటో)

ఏడుస్తున్న చిన్నారులు

హెల్మెట్ ఉంటే..

రామాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటేష్ హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాలు పోయేవి కాదని పోలీసులు చెప్పారు. వెంకటేష్ బండి అదుపు తప్పి పడిపోయినప్పుడు ఆయన ఒంటిపై తీవ్ర గాయాలేమీ లేవనీ, కేవలం తలకు తగిలిన లోతైన గాయం కారణంగానే దుర్మరణం చెందాడని పోలీసులు చెప్పడం గమనార్హం. ఇదిలా ఉంటే ప్రమాదం జరిగిన సుమారు 2 గంటలైనా 108 ఘటనా స్థలికి చేరుకోలేక పోవడం కూడా వెంకటేష్ మృతికి కారణమని కూడా చెప్పుకుంటున్నారు.

కోర్టు కేసుల పరిష్కారంపై దృష్టి పెట్టండి: జెసి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: తహశీల్దార్లు వారివారి మండల పరిధిలో గల కోర్టు కేసుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధపెట్టి పని చేయాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్ని మండలాల తహశీల్దార్లతో కోర్టు కేసుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై మండలాల వారీగా జెసి, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్‌తో కలిసి సమీక్షించారు. జెసి మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత అంశాలకు సంబంధించి మండలాల వారీగా ఉన్న కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. కోర్టుకేసులకు సంబంధించి నిర్దేశించిన గడువులోపు అఫిడవిట్లను దాఖలు చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జెసి

మహిళల రక్షణే ధ్యేయం

నేర సమీక్షలో జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మహిళ, పిల్లల రక్షణే ధ్యేయంగా ప్రతి గడపకి మహిళా పోలీస్ కార్యక్రమం విజయవంతం అయ్యిందని, సైబర్ క్రైమ్ నేరగాళ్ళ ఉచ్చులో పడకుండా ప్రజలను అవగాహన కల్పించాలని, సైబర్ క్రైమ్ నేరాలలోని డబ్బును అతిత్వరగా రికవరీ చేసి బాధితులకు అందజేయాలి నెలవారీ నేరసమీక్ష కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసింగ్ స్కిల్స్, విజిబుల్ పోలీసింగ్ పెంచే విధంగా పని చేయాలని తెలిపారు. ప్రజలతో సామరస్యంగా, సఖ్యతతో చట్టంపై గౌరవం పెంపొందేటట్లు మెలగాలని, ఎర్రచందనం, నాటుసారా, ఇసుక అక్రమరవాణా నేరస్తులపై ఉక్కుపాదం మోపాలని, పిడి యాక్ట్‌లు ప్రయోగించాలన్నారు. లోన్ యాప్ వలలో అమాయకులైన ప్రజలు చిక్కుకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు మరింత తగ్గే విధంగా నివారణకు మెరుగైన చర్యలు చేపట్టాలన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ పెంచి చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్ట చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘాపెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పోలీస్‌స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసుదర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్, రికార్డ్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇతర క్రైమ్‌లతో పోలిస్తే సైబర్ క్రైమ్ నేరాలు ప్రతి ఏటా 14 శాతం పెరుగుతున్నాయని, ఇంకా చాలా సైబర్ నేరాలు పోలీసుస్టేషన్‌లో నమోదు కావడం లేదన్నారు. ప్రజలు తక్కువ నగదు పోవడం వలన కేసు పెట్టేందుకు ముందుకు రావడం లేదని తెలిపారు. సైబర్ రిపోర్టింగ్ పోర్టల్ జిల్లా పోలీస్ వాట్సప్ నెంబర్ 94409 00005కు, సైబర్ మిత్ర 91212 11100కు వెంటనే తెలపాలన్నారు.

IN THE COURT OF THE I[st] ADDL. JUNIOR CIVIL JUDGE :CHITTOOR
O.S.No. 386 of 2021

Between:
P.Hari ...Plaintiff
And:
M.Harinadha Reddy ...Defendant

SUIT SUMMONS TO DEFENDANT

To:
M.Harinadha Reddy,
S/o M.Subramanayam Reddy,
Proprietor of Mokshith Road Safety Enterprises
(Supply of Road Liquid Material),
Business And Cultivation,
residing at Pathapalem Village,
Illavaripalle Village and Post,
Irala Mandal, Chittoor District

Sir,
Please take notice that in the above case filed by the Plaintiff against you for recovery of the suit pronote amount and posted to **11-07-2023** for your appearance. If you do not appear on the above date at **10-30 A.M** either in person or through an advocate, the matter will be decided exparte.

Sd/-B.NARASIMHULU NAIDU
Advocate for the Plaintiff,
Chittoor, 26-06-2023

మహారాజ రాజశ్రీ పీలేరు ప్రధాన జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టునందు
O.S.NO. 198 of 2022

టి. భాస్కర్ రెడ్డి మరియు ఇంకొకరు ....వాదులు

Vs

యం. నారాయణ స్వామి మరియు ఇతరులు ....ప్రతివాదులు

5వ ప్రతివాదికి దావా సమను:

5వ ప్రతివాది:
మావులూరి మనోహర, S/o లేట్ శ్రీనివాసులు శెట్టి, డోర్ నెం: 2-37, బజార్ వీధి, భాకరాపేట టౌన్, చిన్నగొట్టిగల్లు మండలం, తిరుపతి జిల్లా.

పై కనిన వాదులు దాఖలు చేసిన పై దావా లో మీ హాజరు నిమిత్తమై తేది: 05-07-2023 న వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు నేరుగా కాని లేదా న్యాయవాది ద్వారా కాని కోర్టునందు తేది: 05-07-2023 న ఉదయం 10.30 గంటలకు పై కోర్టు ఎదుట హాజరై మీ వాదనలను తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియ జేయడమైనది.

// by court order //
Y. SINGA REDDY,
Advocate, Piler, Cell : No. 9885228479.

వి.కోట సిఐగా ఆశీర్వాదం

ప్రజాశక్తి- వి.కోట: వి.కోట అర్బన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఆశీర్వాదం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా కల్లూరు సర్కిల్ స్టేషన్ నుండి వికోట రూరల్ సర్కిల్‌కు బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ప్రసాద్‌బాబు చిత్తూరు విఆర్‌కు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ మాట్లాడుతూ అంతరాష్ట్ర సరిహద్దు మండలమైన వీకోట సర్కిల్ పరిధిలో నేరాలు అరికటి శాంతిభద్రతలు కాపాడేందుకు తనవంతు కషి చేస్తానని తెలిపారు. నూతన సిఐకు పోలీస్ సిబ్బంది పుర ప్రముఖులు ఘన స్వాగతం పలికారు.

భక్తిశ్రద్ధలతో అర్జున తపస్సు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపలంలో జరుగుతున్న వార్షిక మహాభారత మహోత్సవంలో భాగంగా బుధవారం అర్జున తపస్సు కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో మంచినీటి స్నానాలు ఆచరించి తమ కోరికలు తీర్చుకోవడానికి తపస్సు మాను చుట్టూ వరపడ్డారు. ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి నా క్లయింట్ కంబాల బాలాజీ తండ్రి **కె.వెంకటరమణ, తిరుపతి** వారి తరపున తెలియజేయడం ఏమనగా తిరుపతి టౌన్ క్లబ్ సర్కిల్ వద్ద ప్రమాణం చేయుచుండగా తన తల్లిగారు కంబాల నాగమ్మ గారి పేరుపై ఉన్న ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.18/1991 తేది. 04.07.1991 అను పత్రము ఎక్కడనో దారిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. అందుపై నా క్లయింట్ తిరుపతి వెస్ట్ పోలీసు స్టేషన్ నందు పిర్యాదు కూడా ఇచ్చియున్నారు. సదరు పోలీసు వారు సదరు పత్రము దొరకలేదని నాట్‌ట్రేసబుల్ సర్టిఫికేట్ తేది. 11.06.2003 న ఇచ్చియున్నారు. సదరు పత్రము ఎవరికైన దొరికిన యెడల నా క్లయింట్‌కు గాని లేదా క్రింది అడ్రసుకు ఇవ్వవలసినది. అట్లు కాకుండా సదరు పత్రము ద్వారా ఎవ్వరైనను ఏలాంటి క్రయ, విక్రయ అగ్రిమెంట్స్ అడమాన తనఖాలు చేసిన యెడల అట్టి వారిపై నా క్లయింట్ తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని హెచ్చరించడమైనది.

షెడ్యూలు: చిత్తూరు డి., చంద్రగిరి సబ్ డి., చంద్రగిరి మండలము, చంద్రగిరి పాత పేట కావమ్మ గుడి వీధిలో దూళ్ళ నాగిరెడ్డి ఇంటికి పశ్చిమం కావమ్మ గుడి వీధికి దక్షిణం సందు దారికి, తూర్పు బెంకాయల శ్రీనివాసులు ఇంటికి జాగాకు ఉత్తరం 1) ఎం.శ్రీనివాసులు, 2) ఈ మధ్య ఉత్తర-దక్షిణం అ॥ 22 కి మీ.6.699రు తూర్పు - పశ్చిమం అ॥ 38కి మీ.11.571ర్లు గల జాగాకు చ॥గ॥ 92.88కి చ॥మీ॥ 78.026ర్లు గల జాగాయున్ను సదరు జాగాలో యుండు 19.51 నెంబరు ఇల్లు వగైరాలు పూరాయున్ను సదరు ఇంటికి అమర్చియుండు కరంటు సర్వీసు నెం.272రు సర్వీసు పూరాయున్ను కరంటు వైరింగ్ సుచ్చిష్టాటదు బల్బులు వగైరాలు పూరా ఈ ఇంటి జాగా అసైన్‌మెంటు కాదు.

చలమారెడ్డి, అడ్వకేట్,
18-1-637-బి1, 3వ అంతస్తు, కో-ఆపరేటివ్ బ్యాంక్ బిల్డింగ్, భవానీ నగర్, తిరుపతి-517501. సెల్: 9441947553, 7981784916

మహారాజ రాజశ్రీ పీలేరు ప్రధాన జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టునందు
I.A.No. 698 / 2022, O.S.No. 198 of 2022

టి.భాస్కర్ రెడ్డి మరియు ఇంకొకరు ....పిటిషనర్స్ / వాదులు

Vs

యం. నారాయణ స్వామి మరియు ఇతరులు ....రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

5వ రెస్పాండెంట్ / ప్రతివాదికి నోటీసు:

5వ రెస్పాండెంట్/ ప్రతివాది:
మావులూరి మనోహర, S/o లేట్ శ్రీనివాసులు శెట్టి, డోర్ నెం: 2-37, బజార్ వీధి, భాకరాపేట టౌన్, చిన్నగొట్టిగల్లు మండలం, తిరుపతి జిల్లా.

పై కనిన వాదులు దాఖలు చేసిన పై పిటిషన్ లో మీ హాజరు నిమిత్తమై తేది: 05-07-2023 న వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు నేరుగా కాని లేదా న్యాయవాది ద్వారా కాని కోర్టునందు తేది: 05-07-2023 న ఉదయం 10.30 గంటలకు పై కోర్టు ఎదుట హాజరై మీ వాదనలను తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియ జేయడమైనది.

// by court order //
Y. SINGA REDDY,
Advocate, Piler, Cell : No. 9885228479.

మహారాజ రాజశ్రీ పీలేరు ప్రధాన జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టునందు
I.A.No. 1033 / 2022, O.S.No. 198 of 2022

టి.భాస్కర్ రెడ్డి మరియు ఇంకొకరు ....పిటిషనర్స్ / వాదులు

Vs

యం. నారాయణ స్వామి మరియు ఇతరులు ....రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

5వ రెస్పాండెంట్ / ప్రతివాదికి నోటీసు:

5వ రెస్పాండెంట్/ ప్రతివాది:
మావులూరి మనోహర, S/o లేట్ శ్రీనివాసులు శెట్టి, డోర్ నెం: 2-37, బజార్ వీధి, భాకరాపేట టౌన్, చిన్నగొట్టిగల్లు మండలం, తిరుపతి జిల్లా.

పై కనిన వాదులు దాఖలు చేసిన పై పిటిషన్ లో మీ హాజరు నిమిత్తమై తేది: 05-07-2023 న వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు నేరుగా కాని లేదా న్యాయవాది ద్వారా కాని కోర్టునందు తేది: 05-07-2023 న ఉదయం 10.30 గంటలకు పై కోర్టు ఎదుట హాజరై మీ వాదనలను తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియ జేయడమైనది.

// by court order //
Y. SINGA REDDY,
Advocate, Piler, Cell : No. 9885228479.

రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదాం

ప్రజాశక్తి-పెళ్లకూరు: మండలంలోని చిల్లకూరు గ్రామంలో బుధవారం ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎన్‌డిసిసిబి ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన, సూళ్లూరుపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్ కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ముందుగా వారిని స్థానిక వైసీపీ నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా వారు పొందిన లబ్ధిని తెలియజేసి, సుమారు రూ.రెండున్నర లక్షల నుంచి 5 లక్షల వరకు లబ్ధి తెలియజేస్తూ, కరపత్రాలు పంచారు. ఇదే అభివద్ధిని మీరు మళ్లీ పొందాలంటే 2024 లో వచ్చేటటువంటి ఎన్నికల్లో తిరిగి జగనన్నకు ఓటు వేసి, మళ్లీ జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చేయవలసిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు సంజీవయ్య మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య సాధన, మహిళా సాధకారిత, రాష్ట్రంలో ప్రతి ఇల్లు అభివద్ధి చెందుతుందనడానికి జగనన్న సురక్ష కార్యక్రమం ఉదాహరణని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో పగడాల హరి రెడ్డి, మండల ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి ఎన్.ప్రిస్కిల్లా, సురేష్ రెడ్డి, అట్ల కష్ణయ్య, కుమార్ స్వామి, రఘు నాయుడు, వినోద్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైసీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్కిల్ హబ్‌లో యువకులకు శిక్షణ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు శిక్షణ, ఉద్యోగ ఉపాధి కల్పన అందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ద్వారా పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం స్కిల్ హబ్‌ను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు ఎస్ఎస్‌సి పాసై, ఏదైనా డిగ్రీ అర్హత కలిగి ఉండాలని, సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలర్‌కు ఎస్ఎస్‌సి పాస్ లేదా ఫెయిల్ అయిన వారు అర్హులని తెలిపారు. ఈ శిక్షణను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు స్కిల్ ఇండియా సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని, నగిరి నియోజకవర్గంలోని యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు రిజిస్ట్రేషన్‌కు ఎస్.రసూల్ 6300954441 నెంబర్‌కు సంప్రదించాలని అన్నారు.

నూతన సబ్‌స్టేషన్‌లో టెక్నికల్ టెస్టింగ్

ప్రజాశక్తి-సోమల: సదుం మండలంలోని జోగివారిపల్లి (ఉప్పరపల్లి)లో నూతనంగా నిర్మిస్తున్న 33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏపీ ఎస్పీడీసీఎల్ తిరుపతి ఎస్ఈ కష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం టెక్నికల్ టెస్టింగ్ నిర్వహించారు. పవర్ ట్రాన్స్ఫార్మర్లకు టెక్నికల్ టెస్టింగ్ చేయడం ద్వారా వాటి పనితీరు తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. డీఈ పుంగనూరు విజయన్, కన్స్ట్రక్షన్ డీఈ దామోదర్, ట్రాన్స్ఫార్మర్స్ డీఈ మహేశ్వర్ రెడ్డి, డీఈ నరేంద్ర, కన్స్ట్రక్షన్ ఏడీఈ రమేష్, ఏడీఈ సతీష్, సదుం ఏడీఈ నరేంద్ర, పుంగనూరు ఏడీఈ రవి, కన్స్ట్రక్షన్ ఏఈ సుబ్రమణ్యం, చదువు ట్రాన్స్కో ఎఇ చంద్రశేఖర్, సోమల ఏఈ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తెలిపారు. బుధవారం తవణంపల్లి మండలం చెర్లోపల్లి, గాజులపల్లి గ్రామసచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జేసీ మాట్లాడుతూ జులై 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం క్షేత్రస్థాయి సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది వాలంటీర్లకు కేటాయించిన షెడ్యూల్ మేరకు వాలంటీర్లు, వార్డు కార్యదర్శులు ప్రతిఇంటికి వెళ్లాలన్నారు. ప్రభుత్వ సర్వీసులు, ఏదైనా సర్టిఫికెట్లు అవసరమా అనే విషయాలను తెలుసుకొని జగనన్న సురక్ష యాప్‌లో నమోదు చేయాలన్నారు. క్యాంపెయిన్‌డే నాటికి వినతులులు ఇచ్చిన ప్రతిఒక్కరికి సర్టిఫికెట్లు ఉచితంగా జారీ చేయాలన్నారు.

వేడుకగా సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి-క్యాంపస్: సరస్వతీ నమస్తుభ్యమంటూ చదువుల తల్లిని చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రార్థించారు. బుధవారం శోభకత నామ సంవత్సరం ఆషాడ మాసం శుక్ల పక్షం సందర్భంగా తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వేడుకగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మోహిత్ రెడ్డి, తల్లి లక్ష్మీ పిల్లలు చేత తొలి అక్షరాలు రాయించారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. హిందూ సాంప్రదాయం ప్రకారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి, చదువుల తల్లి కటాక్షం మెండుగా ఉండాలని ప్రార్థిస్తామన్నారు. పిల్లలు తమ జీవితంలో ఉన్నత చదువులు చదివి మంచి స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువులపై బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. తుమ్మలగుంట ఎంపీపీ స్కూల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లందుల సుబ్బిరామి రెడ్డి, మండల విద్యాశాఖాధికారులు విజయ, శంకరయ్య, ప్రధానోపాధ్యాయులు భారతి తదితరులు పాల్గొన్నారు.

గంగ జాతరలో...

పాకాల: మండలంలోని పేరసాని పల్లి, పదిపట్ల బైలు పంచాయతీల్లో ప్రజలు గంగ జాతరను సాంప్రదాయ బద్ధంగా, అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. బుధవారం ఆయా పంచాయతీలలో కొలువుదీరిన గంగమ్మ తల్లిని చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి దర్శించుకొన్నారు. గంగమ్మ తల్లి గ్రామ ప్రజలను చల్లగా చూడు అంటూ ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. గ్రామాల ప్రజలతో పాటు జాతర సందర్భంగా తరలివచ్చిన బంధువులను ఆప్యాయంగా ఆయన పలకరించారు. మా ఇంటికి రండి.. అంటూ భోజనానికి ప్రతి ఒక్కరూ మోహిత్ రెడ్డిని ఆత్మీయంగా ఆహ్వానించారు. వారి అభ్యర్థన మేరకు వారి ఇండ్లకు వెళ్లి ఆతిథ్యాన్ని స్వీకరించారు. అనంతరం ఉప్పరపల్లి మాజీ ఎంపీటీసీ వనజ కుమార్తె వివాహం సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మధు, సర్పంచ్‌లు రామ్మూర్తి పాల్గొన్నారు.

తడలో సూపర్ స్పెషాలిటీ సేవలు

ప్రజాశక్తి-తడ: మెడికవర్ ఆసుపత్రి సేవలు తడలో అందించేందుకు ఏర్పాటుచేసిన ఆసుపత్రి యాజమాన్యానికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతున్నానని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య బుధవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో దాదాపు 28 శాఖలతో మెడికవర్ ఆసుపత్రి వైద్యసేవలు అందిస్తున్నదని పేర్కొన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలకు మెడికవర్ ఆసుపత్రితో ఎంతో మేలు జరుగుతుందని, ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా సూపర్ స్పెషాలిటీ సేవలను తడలోనే అందించే అవకాశం కల్పించడం శుభ పరిణామం అన్నారు. ముందుగా ఇక్కడ ప్రాథమిక చికిత్స చేసి ఇంకా ఉత్తమ వైద్య సేవలు అవసరమైనట్లయితే నెల్లూరులోని మెడికవర్ హాస్పిటల్‌కు తరలించే ఏర్పాట్లు కూడా చేయడం అభినందించదగిన విషయమని తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. మెడికవర్ హాస్పిటల్ నెల్లూరు సెంటర్ హెడ్ డాక్టర్ గణేష్ మాట్లాడుతూ సూళ్లూరుపేట, తడ, శ్రీ సిటీ, శ్రీహరి కోట తదితర ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా మెడికవర్ క్లినిక్ తడలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముందుగా ఇక్కడ ఈసీజీ, వైద్య పరీక్షలు, అన్ని రకాల హెల్త్ చెకప్‌లు నిర్వహించడంతోపాటు ప్రాథమిక చికిత్స ఇక్కడే జరిపి, ఉత్తమ వైద్యం అవసరమైతే నెల్లూరు, చెన్నై వంటి ప్రాంతాలకు తరలించడం జరుగుతుందన్నారు. మెడికవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ కన్సల్టేషన్స్, క్లినికల్ లేబొరేటరీ పరీక్షలు ఇక్కడ చేసుకునే వీలు ఉందన్నారు. అంతేగాక 24 గంటలు డాక్టర్లు, వైద్య సిబ్బంది, అందుబాటులో ఉంటారన్నారు. అనేక ఆరోగ్య సమస్యలకు ఇక్కడ చికిత్సలు లభిస్తాయని, ఈ ప్రాంత ప్రజలు మెడికవర్ హాస్పిటల్ వారి మెడికవర్ క్లినిక్ వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రారంభానికి ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన, పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తడ మండలం ఎంపీపీ కొలవి రఘు రెడ్డి, మండల సర్పంచ్ శశి కుమార్, మునస్వామి, గండవరం సురేష్ రెడ్డి, మెడికవర్ క్లినిక్ మార్కెటింగ్ మేనేజర్ ఉదయ భాస్కర్, నర్సింగ్ హెడ్ శైలజ, పిఆర్ఒ చందు వర్మ, హాస్పిటల్ సిబ్బంది, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-వీకోట: రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ముందుకెళ్తోందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ, జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నెర్నిపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో వారు బుధవారం ప్రతి గడపను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం అందించిన లబ్ధిని తెలియజేసే కరపత్రాలను అందజేసి వారికి సక్రమంగా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ యువరాజ్, రాష్ట్ర వైసిపి ప్రధాన కార్యదర్శి పిఎన్ నాగరాజు, వైస్ ఎంపీపీలు లక్ష్మణ్‌రెడ్డి, డాక్టర్ తమీంఖాన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పొదలకుంటపల్లి పంచాయతీ తుగడంవారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాల, నంజంపేట జెడ్పి ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బదిలీలో మరొక పాఠశాలకు వెళుతున్న ఉపాధ్యాయులను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సేవలు ఎనలేనివని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-క్యాంపస్: ఉన్నత విద్యారంగంలో, పరిశోధనల్లో, వివిధ రకాల ప్రాజెక్టుల్లో అవకాశాలను విద్యార్థినిలు అందిపుచ్చుకొని సద్వినియోగం చేసుకోవాలని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉప కులపతి డి.భారతి పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని బయోటెక్నాలజీ హోం సైన్స్ విభాగాలలో మూడు నెలల కాలానికి సంబంధించిన ఇంటర్న్‌షిప్ పూర్తి అయిన సందర్భంగా బుధవారం విద్యార్థినిలకు సర్టిఫికెట్లను ప్రదానం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యారంగంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలని వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత రంగాలలో రాణించి వర్సిటీకి కీర్తి, ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. మలేషియాలోని యూనివర్సిటీ ఆఫ్ మలేషియా కెలాంటన్ తెరంగాను విద్యార్థినులకు సర్టిఫికేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంలోనే ఇటీవల ఎపిఎస్‌హెచ్ఇ ప్రకటించిన ఎక్సలెన్స్ అవార్డును ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న మరొక బయోటెక్నాలజీ పరిశోధక విద్యార్థిని కుమారి కుసుమను ఉపకులపతి డి.భారతి అభినందించారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని బయోటెక్నాలజీ, హోం సైన్స్ విభాగాలలో మూడు నెలల ఎంట్రన్షిప్ ను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఇద్దరు మలేషియాలోని యూనివర్సిటు ఆఫ్ మలేషియా తెరంగాను విద్యార్థినులను వర్సిటీ ఉప కులపతి ఆచార్య డి.భారతి, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజిని ఇంటర్నేషనల్ ఎఫైర్స్ డీన్ సర్టిఫికెట్స్‌ను ప్రదానం చేశారు. రీతం గణేషన్ బయోటెక్నాలజీ ఆచార్య ఎన్.జే సుష్మ ఆధ్వర్యంలో, కతిక తమిళ్ సెల్వన్ హోం సైన్స్ ఆచార్య ఎం.అరుణ ఆధ్వర్యంలో పరిశోధనలు పూర్తి చేసుకున్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.రజనీ, ఆచార్యులు పి.విజయలక్ష్మి, ఎం.అరుణ, పి .జోష్న, ఆర్.ఉష, ఎన్.జాన్ సుష్మ, బి.కిషోరీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: సురక్ష ఆసుపత్రిలో బుధవారం ఉచిత ఊపిరితిత్తుల వ్యాధి సంబంధ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనీఫ్ బాషా, డాక్టర్ షమీనాభాను మాట్లాడుతూ ఎక్కువ శాతం 50 సంవత్సరాలు పైబడిన వారికి ఊపిరితిత్తుల వ్యాధి వస్తుందని, ఈ నేపథ్యంలో వారికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు మాత్రలతో పాటు వైద్య సలహాలు అందించడానికి ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులతో పాటు, ఆస్మా, బిపి, షుగర్, క్షయ, పిఎఫ్‌టి, పరీక్షలు ఇతర అనుబంధ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన వైద్యసలహాలు అందిస్తున్నామని తెలిపారు. సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.

30న విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా ఆందోళనలు

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: ఈ నెల 30వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా పెంచిన కరెంట్ ఛార్జీలు, అప్రకటిత కరెంట్ కోతలు ఎత్తివేయాలని, ట్రూ అఫ్ ఛార్జెస్ పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచడాన్ని నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా వ్యాప్తంగా అన్నిమండల కేంద్రాలలో సబ్ స్టేషన్ల, ఆఫీసుల ముందు నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ జిల్లాకార్యదర్శి పి మురళి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

సిమెంటు రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామానికి చెందిన తొప్పన్నగారిపల్లెలో అభివద్ధి కార్యక్రమాలలో భాగంగా సిమెంటు రోడ్ల నిర్మాణంతో పాటు నూతన మురుగు నీటి కాలువలు నిర్మిస్తున్నట్లు సర్పంచ్ బాషామసూద్ తెలిపారు. గ్రామంలో ఇది వరకే కొన్ని ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందని నూతనంగా నిధులు మంజూరు కావడంతో మిగిలిన వీధులలో సిమెంట్ రోడ్లను వేస్తున్నామన్నారు. అలాగే మురుగునీటి కాలువలు కూడా నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శి జయశంకర్, మెకానిక్ బాషా పాల్గొన్నారు.

ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలి

ప్రజాశక్తి-యాదమరి: ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని గ్రామీణ అభివద్ధి శాఖ సంచాలకులు తులసి ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని కోనపల్లి గ్రామంలో సరస్వతి ప్రింటింగ్ అండ్ బైండింగ్ వర్క్సును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని స్వయం సహాయక సంఘాలు ప్రభుత్వ పథకాల ద్వారా అభివద్ధి చెందవచ్చునని తెలిపారు. అలాగే గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘసభ్యులు బ్యాంకు లింకేజీ పథకం ద్వారా రూ.8లక్షల రుణంతో ప్రింటింగ్ ప్రెస్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. యాదమరి ఏపిఎం కల్పలత రెడ్డి, సీసీ లక్ష్మీపతి, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం: డిప్యూటీ సీఎం



ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: ప్రజా సంక్షేమమే సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రధాన ధ్యేయంగా ముందు సాగుతున్నారని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పాతవెంకటాపురం పంచాయతీలో పాత వెంకటాపురం, గరిగలపల్లి, బొజ్జనాయనపల్లి, అగ్రహారం గ్రామాల్లో బుధవారం డిప్యూటీ సీఎం పర్యటించి ఇంటింటి వద్ద ప్రజలతో మాట్లాడి వారి వద్ద పథకాలు లబ్ధి పొందారో లేదా అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత వెంకటాపురం దళితవాడకు రూ.20లక్షలు సీసీ రోడ్డు మంజూరు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అనిత, సర్పంచ్ సెల్వి, ఎంపీటీసీ లారెన్స్, నేతలు బాబు నాయుడు, సుధాకర్ నాయుడు, దేవేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గుణరెడ్డి, సురేందర్ రెడ్డి, బ్రహ్మతేజ, అమ్ములు, వెంకటేష్, ఎంపీడీవో శ్రీదేవి, తహసిల్దార్ ఇన్బనాదన్, పంచాయతీ రాజ్, డీఈ దయాకర్‌రెడ్డి, ఏఈలు, గాయత్రి, శ్రీధర్, రాజా పాల్గొన్నారు.

దేశంలోనే అగ్రస్థానంలో 'సప్తగిరి గ్రామీణ బ్యాంకు'

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: గ్రామీణ వాతావరణంలో ఒక కుగ్రామంలో పుట్టి అక్కడే విద్యను అభ్యసించి ఒక గ్రామీణ బ్యాంకు శాఖను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని ఇండియన్ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మహేష్ కుమార్ బజాజ్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా గుంటుపల్లి గ్రామంలో సప్తగిరి గ్రామీణ బ్యాంకు 236వ శాఖను ఆయన ప్రారంభించారు. సప్తగిరి గ్రామీణ బ్యాంకు పూర్తి ప్రభుత్వ రంగ బ్యాంకు అని ఇండియన్ బ్యాంక్‌తో ప్రయోజితం చేయబడిందని అన్నారు. ఇండియన్ బ్యాంకులో ఉన్న అన్ని సౌకర్యాలని సప్తగిరి గ్రామీణ బ్యాంకు కలుగచేస్తోందని ఆయ న హామీ ఇచ్చారు. దేశంలో ఉన్న అన్ని గ్రామీణ బ్యాంకుల కంటే సప్తగిరి గ్రామీణ బ్యాంకు అభివద్ధి పరంగా అగ్రస్థానంలో ఉందని అన్నారు. ఈ సందర్భంగా స్వయం శక్తి సంఘాలకు 234కోట్ల రుణాలను పంపిణీ చేశారు. ఖాతాదారులందరూ ప్రభుత్వ పథకాలు అన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో 537 కోట్లు లాభం అర్జించిందని తెలిపారు. 22 వేల కోట్ల రూపాయలకన్నా ఎక్కువ వ్యాపారం చేసిందని తెలియజేశారు. కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ ఎఫ్‌జిఎం గణేష్ రామన్, జిఎం మణి సుబ్రహ్మణ్యం, సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ అన్నే సత్యనారాయణ ప్రసాద్, జనరల్ మేనేజర్ ప్రభాహరన్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జె.రామకష్ణ, విజయవాడ రీజనల్ మేనేజర్ బ్రహ్మయ్య, గుడివాడ రీజనల్ మేనేజర్ శివరామ ప్రసాద్ పాల్గొన్నారు.

ఎస్ఐని విధుల నుంచి తప్పించాలి

ప్రజాశక్తి-రామకుప్పం: దళితులన్న విషయం మరిచి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎస్ఐ కష్ణయ్యను విధుల నుంచి తప్పించాలని టిడిపి నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ర్యాలీ చేపట్టారు. బుధవారం కుప్పం నియోజకవర్గం నుంచి దళిత సంఘాలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలతో స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్‌లో బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టా రు. టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, డాక్టర్ సురేష్ బాబు, మాజీ జెడ్పిటిసి రాజ్ కుమార్, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నారాయణ చారి మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన ఉనిసిగానిపల్లికి చెందిన దళిత మాజీ సర్పంచ్ మహాదేవి జయశంకర్ తమ ఇంటి వద్ద డ్రైనేజీ కాలువను గ్రామంలోని ఓవ్యక్తి ధ్వంసం చేసిన విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పలుమార్లు పోలీస్‌స్టేషన్‌లో న్యాయం చేయాలని ఎస్ఐను కోరగా పట్టించుకోలేదన్నారు. ఈనెల 17వ తేదీన కుప్పం కోర్టులో ఎస్ఐ పైన ఫిర్యాదు చేశారు. ఎస్ఐను విచా రించేందుకు కోర్టు మహిళా జడ్జి ఆదేశించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదును కేసు న మోదు చేయాలని ఆదేశించారు. విచారణ అనంతరం బయటకు వచ్చి సర్పంచ్ దంపతులపై బూతుల పురాణం చేసి, నానా దుర్భాషలాడుతూ.. ఇంటికి వచ్చి స్టేషన్ వరకు ఇద్దరిని ఈడ్చుకెళ్తా.. ఎన్‌కౌంటర్ చేస్తామని బెదిరించారన్నారు. కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోని ఎస్ఐపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్లను వైసీపీ కార్యాలయాలుగా మార్చుకున్నారని విమర్శించారు. ఎస్ఐ కష్ణయ్య ను రామకుప్పం కు రెండవ సారి విధుల నిర్వహణకు వేయించుకొని ఇసుక మాఫియా, గంజాయి, మద్యం, బియ్యం తదితర వాటికి వైసీపీ నేతలు వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. దళిత సర్పంచ్‌కు న్యాయం చేసి, ఎస్సైపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంకటేష్, సత్యేంద్ర శేఖర్, గోపీనాథ్, సాంబశివం, విశ్వనాథ్, కన్నన్, వసంతమ్మ, అనసూయ ,చంద్రకళ, శ్యామలమ్మ ,పద్మమ్మ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు నిల్

ప్రజాశక్తి-కోట: వైసీపీ ప్రభుత్వంలో అభివద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉందని టీడీపీ నాయకుడు నారా లోకేష్ ఎద్దేవా చేశారు. బుధవారం కోట మండలంలో యువగళం పాదయాత్రలో భాగంగా కోట గాంధీ బొమ్మ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలను ఆ పతకాలు ఈ పథకాలు అంటూ మోసం చేయడం తప్ప రాష్ట్రంలో అభివద్ధి జరగలేదని ప్రజలకు సభాముఖంగా తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, గూడూరు మాజీ శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్, నెలవల సుబ్రహ్మణ్యం, స్థానిక టిడిపి నాయకులు షేక్ జలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రూ.35లక్షలతో కమ్యూనిటీ భవన నిర్మాణం

ప్రజాశక్తి-వెదురుకుప్పం /కార్వేటినగరం: మండలంలోని కె.పి అగ్రహారం పంచాయతీలో అభివద్ధి పనులు ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి సహాయ సహకారంతో ఎంపీపీ లత బాలాజీ నాయుడు చొరవతో అభివద్ధి పనులు చెరవేగంగా జరుగుతున్నాయని సర్పంచ్ కామసాని శేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం కేపీ అగ్రహారం బీసీ కాలనీలో శ్రీవినాయకుడి గుడి నిర్మాణానికి భూమి పూజ చేశారు. గుడికి రూ.10లక్షలు ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి సహాయంతో మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా రూ.35లక్షలతో కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు సర్పంచ్ తెలిపారు.

చల్లేశ్వరుడి కుంభాభిషేకం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని పానగల్‌లో వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధ దేవాలయం చల్లేశ్వర స్వామి ఆలయ కుంభాభిషేకం బుధవారం శాస్త్రోక్తంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై హోమాది పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-పూతలపట్టు: ఎగువ పాలకూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాలకురు సర్పంచ్ పి.రాజశేఖర నాయుడు 21మంది విద్యార్థులకు పలకలు, పెన్నులు, పెన్సిల్స్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు పి.గణేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ థామస్ పుట్టిన రోజు వేడుకలు

గంగాధర నెల్లూరు

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ థామస్ పుట్టినరోజు వేడుకలను పలువురు టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. గంగాధరనెల్లూరులో బుధవారం రాష్ట్ర తెలుగు రైతు ప్రధానకార్యదర్శి పాచిగుంట మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి నేతలు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం 500మంది పేదలకు అన్న క్యాంటీన్‌లో అన్నదానం చేశారు. పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కష్ణమ నాయుడు, పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షులు స్వామిదాస్, జిల్లా యాదవ సాధికార కమిటీ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి దేవసుందరం, నేతలు రాంబాబురెడ్డి, రఘునాథ నాయుడు, వెంకటేష్ యాదవ్, నియాజ్‌అలీ, చిట్టి రెడ్డి, మురళి, కోదండ రెడ్డి, నీరజాక్షులురెడ్డి, జీవరత్నం, జ్యోతియాదవ్, దేవరాజులు, చిదంబరం, సగికుమార్, సంపత్, శంకర్ పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురం: నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ థామస్ సందర్భంగా మండలంలోని పుల్లూరు క్రాస్‌లో టిడిపి నాయకులు, కార్యకర్తలు మధ్య కేక్ కట్‌చేసి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అన్నదానం నిర్వహించారు. రాజశేఖర్ నాయుడు, నరేష్, బాలాజీ నాయుడు, గుండయ్య, బ్రహ్మనాయుడు, కెఎం.రవిబాబు నాయుడు, వెంకటరమణ, లోకనాథం, హేమాద్రి యాదవ్, మాధవ నాయుడు, దామోదరం, మోహన్‌నాయుడు పాల్గొన్నారు.

జగనన్న సురక్షపై అవగాహన

ప్రజాశక్తి-ఓజిలి: సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు సంతృప్తి స్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా జగనన్న సురక్ష క్యాంపును నిర్వహిస్తున్నట్లు సచివాలయాల జెసిఎస్ కన్వీనర్ షేక్ ఖాదర్ బాషా తెలియజేశారు. బుధవారం మండల పరిధిలోని అత్తివరం, గ్రద్దగుంట, కర్రబల్లవోలు గ్రామాల్లోని వాలంటీర్లకు, గృహ సారధులతో సమావేశం ఏర్పాటు చేసి జగన్ సురక్ష కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జేసీఎస్ కన్వీనర్ మాట్లాడుతూ అర్హులై ఉండి ఏ కారణంతోనైనా ఇంకా ఎవరైనా అర్హత కలిగిన లబ్ధిదారులు మిగిలిపోయి ఉంటే వారికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ఈ జగనన్న సురక్ష ద్వారా ఇంటింటినీ జల్లెడ పట్టాలని తెలియజేశారు. నెలరోజుల పాటు నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన వివిధ ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందిస్తున్నట్లు ప్రజలకు తెలియజేయాలని వాలంటీర్లకు, గృహసారధులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఎల్ఓ షరీఫ్, కర్రబల్లవోలు సర్పంచి యల్లా సురేష్ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు ముమ్మిడి రామయ్య, పరంగి ప్రసాద్, సట్టు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తలకోన హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఆలయ చైర్మన్ భూమి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పాకాల గ్రూపు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి మునిశేఖర్ పర్యవేక్షణలో హుండీ ఆదాయం లెక్కించారు. 100 రోజులకు గాను రూ.7,31,695 లు ఆదాయం వచ్చినట్లు ఈవో జై కుమార్ తెలిపారు. అలాగే అన్నదానం హుండీ లెక్కింపు ద్వారా రూ.71,394 లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. వచ్చిన హుండీ ఆదాయం నెరబైలు సప్తగిరి గ్రామీణ బ్యాంకులో ఆలయ ఖాతాలో జమ చేయనున్నట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌గా బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణ పురపాలక సంఘ నూతన కమిషనర్‌గా ఎం.వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఆయన సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రధాన సమస్యలపై చర్చించారు. గతంలో ఇక్కడ పనిచేసిన తోట సాయినాధ్ బదిలీపై వెళ్లడంతో, మున్సిపల్ శాఖ సిఎఎ ఆఫీస్‌లో వెయిటింగ్ లో ఉన్న వెంకటేశ్వర్లును గూడూరు పురపాలక కమిషనర్‌గా నియమించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానంగా శానిటేషన్ సమస్య ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామని, ప్రజలందరి సహకారంతో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అసంపూర్తిగా రెవెన్యూ కార్యాలయం

ప్రజాశక్తి-వెంకటగిరి: ఆరు నెలల్లోనే రెవెన్యూ కార్యాలయం పూర్తి కావాలని శంకుస్థాపన చేసిన భవన నిర్మాణాన్ని సంవత్సరం కావస్తున్నా పూర్తికాక పోవడంతో ప్రభుత్వ భవనాలకే దిక్కు మొక్కు లేదంటూ ప్రజలు అవహేళనగా చూస్తున్నారు. వెంకటగిరి పట్టణం లోని నడిబొడ్డున ఉన్న మండల రెవెన్యూ కార్యాలయాన్ని 2022వ సంవత్సరంలో శిథిలావస్థలో ఉన్న రాజులు కాలం నాటి భవనాన్ని తొలగించి ఆనాడు నెల్లూరు జిల్లా కలెక్టర్ రూ.కోటి నిధుల మంజూరుతో నూతన భవనానికి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. గుత్తేదారు ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులు ప్రారంభించగా జిల్లాలు మార్చడంతో గుత్తేదారులకు బిల్లులు రాక సుమారు రూ.50 లక్షలు ఖర్చు చేసి కార్యాలయానికి స్లాప్ పోయడం జరిగింది. భవన నిర్మాణ పనులు చేయడానికి గుత్తేదారుల వద్ద డబ్బులు లేకపోయినా కొంతమేరకు పనులు చేశారు. చేసిన పనులకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో చేసిన అప్పులు తీర్చలేక, మరలా అప్పులు పుట్టక నిర్మాణాన్ని ఆపేశారు. భవనానికి స్లాబ్ వేసి ఆరు నెలలు కావస్తున్నా అధికారుల అలసత్వంతో చేసిన పనుల వరకు బిల్లులు రాక భవన నిర్మాణ పనులు ఆపేశామని తెలిపారు. ఆగిన పనులను గుర్తించి ప్రభుత్వ అధికారులు పై అధికారులకు తెలియజేసి భవన నిర్మాణానికి తోడ్పడితే త్వరగా పూర్తి చేసే అవకాశం ఉంటుందని గుత్తేదారులు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రెవెన్యూ కార్యాలయానికి నిధులు మంజూరు చేసి పూర్తి చేయించాలని ప్రజలు అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు.

వెంకమరాజు సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వెంకమరాజు సేవలు ప్రశంసనీయమని మండల విద్యాశాఖ అధికారి పద్మావతి పేర్కొన్నారు. నగరి నియోజకవర్గం వడమాలపేట మండలం గంధపు హరిజనవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన దొమ్మరాజు వెంకమరాజును బుధవారం గంధపు హరిజన వాడ గ్రామంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షతన వెంకమరాజుకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల జరిగిన పదోన్నతులలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా విజయపురం మండలం శ్రీహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పదోన్నతిపై వెళ్లారు. వీరు గంధపు హరిజనవాడ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి నాడు-నేడు కార్యక్రమాల అమలు, విద్యార్థుల నమోదు, పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు ఆనందల హరి కార్యక్రమం, డిజిటల్ తరగతి గది ఏర్పాట్లలో ప్రముఖ పాత్ర వహించారని ఎంఈఓ 2 తులసి రామ్ పేర్కొన్నారు. పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వెంకమరాజును శాలువా, మెమెంటు, పూలదండలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి, ఉపాధ్యాయులు నాదముని, శ్రీనివాసులు, తులసి, ప్రభాకర్ రెడ్డి, పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగన్నాటకంలో బలైన 'అమ్మ ఒడి'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: అధికారంలోకి రావడానికి పదేపదే అబద్దాలు చెప్పి, ఆంధ్రప్రదేశ్ ప్రజానీకాన్ని భ్రమల్లో ముంచి, గత ఎన్నికలలో ఓట్లు దండుకున్న జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఆడుతున్న జగన్నాటకంలో 'అమ్మ ఒడి' బలై పోయిందని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, బిసి వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు బుధవారం విమర్శించారు. తల్లికి ఎంత మంది పిల్లలు ఉన్నప్పటికీ, అమ్మ ఒడి అందరికీ ఇస్తానన్న జగన్, తీరా బటన్ నొక్కేటప్పటికి మాట తప్పాడని దుయ్యబట్టారు. ఇస్తానన్న రూ.15 వేలలో కూడా రెండు వేల రూపాయలు కోత పెట్టి జగన్మోహన్ రెడ్డి తన అధికార జులుంతో బడికెళ్ళే పేద పిల్లల తల్లిదండ్రులను దోచుకుంటున్నాడని ఉమేష్ ఆరోపించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలల నిర్వహణలో అవసరమయ్యే ఆర్థికపరమైన అంశాల్లో బడి పిల్లల కుటుంబాలపై భారం మోపకూడదని తెలిసి కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాఠశాలలో గల మరుగుదొడ్ల నిర్వహణ పేరుతో బడి పిల్లల వద్ద నుండి తలా రెండు వేల రూపాయలు వసూలు చేసుకోవడం జగన్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు. ఏ యేటికి ఆ యేడు అమ్మ ఒడి లబ్ధిదారుల సంఖ్యలో కోత పెట్టుకుంటూ వచ్చిన జగన్మోహన్ రెడ్డి గతేడాది కంటే ఈసారి 1.34 లక్షల మందికి అమ్మ ఒడి పథకాన్ని దూరం చేశారని తెలిపారు. ఇలా చేయడంతో ఒక్క ఏడాది లోనే జగనన్న ప్రభుత్వం సుమారు రెండు వందల కోట్ల తల్లులకు దక్కకుండా అడ్డుకున్నదని ఆయన వాపోయారు.

ప్రజల్లోకి వెళ్ళి.. ప్రతి ఓటరునూ కలవండి

ప్రజాశక్తి-క్యాంపస్: ప్రజల్లోకి వెళ్ళి ప్రతి ఓటరును కలిసి టీడీపీ చేసిన ప్రగతిని వివరించాలని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కొత్తపేట, దాసరివీధిలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ కన్వీనర్లతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు వెరిఫికేషన్ అత్యంత కీలకమని సూచించారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగించాలన్నారు. ఎక్కడ ఎలాంటి అనుమానాలు ఉన్నా వెంటనే పార్టీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే రాబోయే ఎన్నికలలో పులివర్తి నాని గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. ప్రజల్లోకి వెళ్ళి వైసిపి వైఫల్యాలను వివరించడంతో పాటు, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కార దిశగా పనిచేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించబోతుందని తెలిపిన ఆమె ఇప్పటి నుంచే ప్రజలతో మమేకం కావాలన్నారు. వార్డులలో నెలకొన్న సమస్యలపై ఆయా వార్డుల నాయకులు దృష్టి సారించడంతో పాటు నాని దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో టీటీడీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్తెమ్మ తల్లి సేవలో ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-రేణిగుంట: మండలంలోని భగత్ సింగ్ కాలనీలో గల సత్యమ్మ తల్లి జాతరను రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు కమిటీ వారు దుశ్శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇక్కడ వెలిసిన సత్యమ్మ తల్లి మంచి శక్తినిచ్చే తల్లి అని ఈ అమ్మవారిని ఏ కోరిక కోరినా అది తప్పకుండా నెరవేరుస్తుందని భక్తుల నమ్మకం అన్నారు. ఈ కాలనీవాసులను ఆ తల్లి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో చల్లగా చూడాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు రసూల్, సర్పంచ్ నగేష్, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, జగన్ కమిటీ సభ్యులు సదాశివరెడ్డి, రవికుమార్, దీన దయాల్, మురళి, గోపి, భరత్, నాగరాజు కాలనీవాసులు పాల్గొని సత్యమ్మ జాతరను దిగ్విజయం చేశారు.

వైభవంగా గంగ జాతర

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఎస్‌బిఆర్ పురం గ్రామంలో వైభవంగా గంగ జాతర మహోత్సవ వేడుకలు గ్రామంలో వేపాకు తోరణాలు, బాణాసంచాలు పేల్చి, మహిళలు పొంగళ్లు పెట్టి నైవేద్యం అమ్మవారికి బుధవారం సమర్పించారు. అదేవిధంగా అమ్మోళ్ళతో ఊరేగింపుగా వెళ్లి అభిషేకం చేశారు. ఈ మహోత్సవానికి నగరి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గాలి భాను ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గంగ జాతర మహోత్సవ కమిటీ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానం చేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎస్‌బిఆర్ పురం గ్రామ సర్పంచ్ మణి రాజు, పుత్తూరు పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, వడమాలపేట టిడిపి నాయకులు ధనంజయ నాయుడు, నాయకులు, కార్యకర్తలు, ఎస్‌బిఆర్ పురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సిమెంట్ బెంచీల ఏర్పాటు

ప్రజాశక్తి-గూడూరు టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని నెల్లటూరు శ్మశాన వాటికలో రోటరీ క్లబ్-గూడూర్ వెస్ట్ ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం మూడు సిమెంట్ బెంచిలను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బండి ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ మయూరి శ్యామ్ యాదవ్ తల్లి బండి వనమ్మ జ్ఞాపకార్థం రెండు సిమెంట్ బెంచిలను, మరొక బెంచీని హరినాథ్ రెడ్డి ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం చేయడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే నెల్లటూరు శ్మశాన వాటికలో ఈ బెంచీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వాసు గౌడ్, విజయభాస్కర్ రెడ్డి, సిద్ధా రెడ్డి, కృష్ణంరాజు, పునుగు రాజేంద్ర పాల్గొన్నారు.

కందారపు మురళిపై అక్రమ కేసులు దుర్మార్గం : సిపిఎం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

సిపిఎం నేత కందారపు మురళి పై రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడంపై సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రెండేళ్ల క్రితం అమరావతి రైతులు పాదయాత్ర చేస్తున్న సందర్భంగా తమ పార్టీ తరపున సంఘీభావం ప్రకటించడాన్ని నేరంగా పరిగణించి ఆరు సెక్షన్లతో కూడిన కేసును కందారపు మురళి పై బనాయించడం దుర్మార్గమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. వాస్తవంగా తమ పార్టీ నాయకులు కార్యకర్తలు అమరావతి పాదయాత్రలో పాల్గొనలేదని, రోడ్డుకు ఒక వైపున నిలబడి సంఘీభావం ప్రకటించారని, దీనిని సైతం నేరంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భావించి తమ నాయకుడి పై కేసులు బనాయించడం అప్రజాస్వామిక చర్యకు పరాకాష్టగా ఆయన అభివర్ణించారు. తక్షణం కందారపు మురళిపై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు తమ పార్టీ నాయకులు కార్యకర్తలపై కేసులు పట్టటం ఒక నిత్య కార్యక్రమంగా మార్చుకుని వ్యవహరిస్తున్నదని, కేసులకు తాము భయపడి ప్రజా ఉద్యమాలకు దూరంగా ఉంటామని ప్రభుత్వం భావించడం హాస్యాస్పదమన్నారు. కేసులతో తమ ఉద్యమాల్ని నిరోధించలేరని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తమ తప్పులు తెలుసుకొని ప్రజాస్వామ్యానికి హాని కలిగించే ధోరణులను విడనాడాలన్నారు.

30 న విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద వామపక్షాల ధర్నా

ప్రజాశక్తి - గూడూర్ టౌన్

ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై దోపిడీకి వ్యతిరేకంగా విద్యుత్ సబ్ స్టేషన్ ల వద్ద ఈనెల30వ తేదీన జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని వామ పక్షాలు పిలుపునిచ్చాయి. బుధవారం గూడూరు పట్టణంలో వామపక్షాల ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన కూడళ్లలో, బట్టల దుకాణాలు, కిరాణా షాపుల్లో, ప్రజలు నివాసాలు ఉండే ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లులు పలు రకాల చార్జీల పేరుతో ప్రజల నుండి అధిక మొత్తాలు వసూలు చేస్తుండడం వంటి పలురకాల సమస్యలపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిపోయిన సంవత్సరాల బిల్లులు కూడా కలుపుతూ ప్రజలపై భారాలు మోపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పలు సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 30వ తేదీన జరగనున్న విద్యుత్ సబ్ స్టేషన్ ల వద్ద ధర్నాను విజయవంతం చేయాలని, ప్రజలకు, వ్యాపారస్తులకు, పిలుపునిచ్చారు. సిపిఎం నాయకులు జోగి.శివకుమార్, బి. గోపీనాథ్, సి.ఐ.టి.యు నాయకులు బి.వి.రమణయ్య ,కె.వి.పి.ఎస్ నాయకులు అడపాల ప్రసాద్, ఎస్.సురేష్, బి. చంద్రయ్య, సిపిఐ నాయకులు ఎస్కే.కాలేషా, నియోజక వర్గ కార్యదర్శి. శశికుమార్, ఎఐటియుసి ఎంబేటి చంద్రయ్య, పాల్గొన్నారు.

'పోలవరం పోరుకేక'ను ఆదరించండి

బుచ్చినాయుడు కండ్రిగ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపడుతున్న పోలవరం ప్రాజెక్టులో ముంపు బాధితులను ఆదుకోవాలని, విజయవాడ వరకు జరిగే పోరు కేక యాత్రకు సంఘీభావంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుచ్చి నాయుడు కండ్రిగ లో విరాళాలు సేకరించారు.

మండల నాయకులు నలుగురి రమణయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఇండ్లు, భూములు కోల్పోయిన ఆదివాసీలు గిరిజనులకు పునరావాసం ప్యాకేజీ ప్రకటించారనీ, అయితే అమలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులతో ఈ నెల 20వ తేదీ నుండి జూలై నెల నాలుగో తేదీ వరకు బాధితుల గ్రామాల నుంచి విజయవాడ వరకు" పోలవరం బాధితులు పోరుకేక" పేరుతో నిర్వహిస్తున్న పాదయాత్రకు గిరిజనులు, ఆదివాసీలు పాల్గొంటున్నందున వారికి ఆర్థికంగా సహకారం అందించేందుకు బుచ్చినాయుడు కండ్రిగ మండల కేంద్రం లోని ప్రజలు, వ్యాపారస్తులు దుకాణదారులు విరివిగా విరాళాలు అందించారని రమణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. వసూలైన మొత్తాన్ని పాదయాత్ర బృందానికి పంపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల గురవయ్య, తిరుపాలు, సుబ్బయ్య పాల్గొన్నారు.

సిసి రోడ్డును పరిశీలించిన అభినయ్‌రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతి 22వ వార్డు ఏర్పాటు చేసిన సిసి రోడ్డును నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. మహిళా యూనివర్శిటీ రోడ్డు నుంచి పద్మావతి నగర్ రోడ్డును కలుపుతూ నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డును పరిశీలించిన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో నాణ్యతలో రాజీలేకుండా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు తమ్ముడు గణేష్, డిష్ చంద్రశేఖర్, తిమ్మారెడ్డి, పడమటి కుమార్, అనిల్ వీర, కేశవ, శేఖర్ పాల్గొన్నారు.

రాయలసీమలో గెలుపోటములను శాసించగలం: జబ్బల శ్రీనివాసులు

ప్రజాశక్తి–తిరుపతి(మంగళం):

రాయలసీమ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలలో గెలుపోటములను శాసించే శక్తి కురబ, కురమ, కురవ కులానికి మాత్రమే ఉందని రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుదవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వివిద ప్రాంతాల్లో అనేక పేర్లతో పిలువబడే కురబలు కోట్ల సంఖ్యలో ఉన్నారన్నారు. అధికార పార్టీ తమ సామర్థ్యాన్ని గుర్తించి దానికి తగట్టుగా ఎమ్మెల్యే, ఎంపి, స్థానిక సంస్థల్లో తగిన ప్రాదన్యతను ఇవ్వాలన్నారు. తిరుపతి నగరంలో భక్తకనకదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తకనకదాసు కూడలిగా పేరు పెట్టాలన్నారు. తిరుపతి జిల్లాలో భక్తకనకదాసు భవన నిర్మాణానికి 3 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నూతనంగా ఎంపికయిన జిల్లా కమిటీని శాలువలతో సత్కరించారు. కురబ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్వేతపత్రంలో వాస్తవాలు లేవు:టిడిపి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

టీటీడి హిందూ ఆలయాల పునరుద్దరణ, నూతన ఆలయాల కోసం ఏర్పాటు చేసిన శ్రీవాణి ట్రస్ట్ వ్యవహారాల్లో భారి కుంభకోణాలు జరుగుతున్నాయని ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్న నేపధ్యంలో టీటీడి విడుదల చేసిన శ్వేతపత్రంలో ఎటువంటి వాస్తవాలు లేవని టిడిపి నగర కమిటీ నాయకులు మహేష్ యాధవ్, మునిశేఖర్ రాయల్ విమర్శించారు. బుదవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్ట్ పేరుతో టీటీడి వసూలు చేసే నగదుకు సరైన రసీదులు భక్తులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అంటే శ్రీవాణి ట్రస్ట్ సోమ్ము వైసిపి పెద్దలకు చేరుతోందా అని అనుమానం వ్యక్తం చేశారు. భక్తులకు జవాబు దారిగా ఉండాల్సిన వారు భక్తుల సందేహాలను నివృత్తి చేసేలా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆముదాల తులసీరామ్, రామ్మూర్తి రాయల్, జ్యోతికుమార్, ప్రకాష్, గోవిందాచారి, జ్ఞానశేఖర్ పాల్గొన్నారు.

1న మహతి వేదికగా ధ్యాన విజయోత్సవాలు

ప్రజాశక్తి–తిరుపతి(మంగళం):

తిరుపతి నగర పరిధిలోని మహతీ కళాక్షేత్రం వేధికగా ధ్యాన విజయోత్సవాలను నిర్వహిస్తున్నట్లు స్పిర్చువల్ సోసైటీ అధ్యక్షులు రఘురామ్ తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోసైటీ ఏర్పాటు చేసి 30 ఏళ్ళు గడుస్తోందని, 30వ వార్షికోత్సవాన్ని ధ్యాన విజయోత్సవాలుగా నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ధ్యానం పట్ల అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా జీవనా అమృత పుస్తకాన్ని పాత్రికేయులతో కలిసి అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విజయోత్సవాల కమిటీ సభ్యులు బాబు, ప్రసాద్ రాజు, సుబ్రహ్మణ్యం, జయచంద్ర ఆచారి, శివకుమార్, ప్రేమసాయి పాల్గొన్నారు.

'అమెరికన్ న్యూరో'లో మెరుగైన 'నరాల' వైద్యం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

నరాల సంబంధిత వ్యాధులకు 'అమెరికన్ న్యూరో హాస్పిటల్‌లో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు ఆ ఆసుపత్రి అధినేతలు ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టరు ఎన్.ఎస్. గురు ప్రసాద్ తెలిపారు. కరకంబాడి రోడ్డులోని సుబ్బారెడ్డినగర్‌లో ఉన్న ఆమెరికన్ న్యూరో ఆసుపత్రిలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ మూర్చవ్యాధి పట్ల మూడ నమ్మకాలను నమ్మి అపోహలు పడవద్దన్నారు. వ్యాధి గ్రస్తులు వైద్యులను సంప్రదించి వారి సలహా మేరకు సరైన మందులను వాడితే ఎలాంటి ఇబ్బందులూ ఉండవన్నారు. తమ ఆసుపత్రిలో నరాల జబ్బులకు అత్యధునికమైన పరికరాలతో మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా వైద్య సదుపాయాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తలనొప్పి పక్షవాతము, మతిమరుపు, నరముల తిమురులు, మానసిక వైకల్యం, నడము, మెడ, కండరాల నొప్పులు, మూర్చవ్యాధి, వణుకువ్యాధి, నరాల బలహీనత, కళ్లు తిరగడం, వింత ప్రవర్తనలు, సంబంధించిన వారికి ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నామన్నారు. దశాబ్దం పైగా తిరుపతిలో అమెరికన్ న్యూరో ఆసుపత్రిని ఏర్పాటు చేసి, 24 గంటలు అందుబాటులో ఉంటూ రోగులకు వైద్యం అందిస్తున్నారు. బ్రెయిన్ స్ట్రోక్ సెంటర్ ద్వారా తమ ఆసుపత్రిలో వైద్యపరీక్షలను అందుబాటులో ఉంచామన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలతో అందరికి అందుబాటులో కార్పొరేట్ వైద్యాన్ని తక్కువ ఫీజులతో అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ స్థాయిల్లో సైతం క్రమం తప్పకుండా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9620546114 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

ప్రత్యేకతలు....

–ఎస్ఎస్ఎన్ ప్రొమోటో, సెన్సర్ ఎవోక్డ్ పాటెన్సీయల్, బిఇఎఆర్ బ్రైన్ స్టేమ్ అడిలోరి ఎవోకడ్ రెస్పాన్స్ తల తిరుగుడు, చిన్నపిల్లకు నరముల పరీక్షలు.
–వింది (జడలెనో పాటెన్షియల్)

–కంటి చూపు నరముల పరీక్షలు.
–మొబైల్ ఎక్రే యూనిభ్, నరముల బలహీనత, నరములు తిమురులు
– 24గంటలు అత్యవసర కేసులు.
–నగరంలో 24 గంటలు క్రిటికల్ కేర్.
–స్ట్రోక్ ఐసియు.
–బిల్ (ఎలక్ట్రోఎస్ లో గ్రామ్).

ఎస్వీ సుగర్ ఫ్యాక్టరీ 'భూములు' అమ్మొద్దు

టిడిపి ధర్నా

ప్రజాశక్తి - రేణిగుంట

గాజుల మండ్యం సుగర్ ఫ్యాక్టరీని పున్నప్రారంభించాలని టిడిపి మండల అధ్యక్షులు మునిచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షులు మహబూబ్‌బాషా డిమాండ్ చేశారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్వీ సుగర్ ఫ్యాక్టరీని పున్నప్రారంభిస్తామని నమ్మబలికి ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేశారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా పట్టించుకోకుండా ప్రైవేట్‌కు కట్టబెట్టడం అన్యాయమన్నారు. కోట్ల విలువైన ఫ్యాక్టరీ భూములను కాజేయడానికి టెండర్లను పిలుస్తున్నారన్నారు. ఫ్యాక్టరీ లోపల ఉన్న చోట్లను నరికేందుకు టెండర్లు ఇచ్చారన్నారు. వెంటనే ఈ టెండర్లను రద్దు చేయాలన్నారు. సుగర్ ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులకు, చెరకు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్‌చేశారు. సుగర్ ఫ్యాక్టరీకి లిక్విడేటర్ రవిబాబు అనే ఓ అధికారిని నియమించారని, అతనిని వివరణ కోరగా సుగర్ ఫ్యాక్టరీ సంబంధించి 300 కోట్లు ప్రభుత్వానికి బకాయిలు ఉన్నాయని, ప్రస్తుత పరిస్థితుల్లో బకాయిలను తీర్చడానికి భూమిని సర్వే చేయాల్సి ఉందన్నారు. చెట్లను నరికేస్తేనే భూములను సర్వే చేయగలమని తెలిపారు. నాయకులు మునిచంద్రారెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, డి.పుష్పనాథన్, కన్నన్ పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని ఉపముఖ్యమంత్రి కె.నారాయణ స్వామి , విద్యుత్తు, అటవీ భూగర్భ గనుల శాఖామాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, పర్యాటక, యువజన క్రీడా శాఖా మాత్యులు ఆర్.కె.రోజా, చిత్తూరు తిరుపతి ఎంపీ లు రెడ్డప్ప, మద్దిల గురుమూర్తి, జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు,కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, ఎస్.పి పరమేశ్వర్ రెడ్డి, జే.సి. డి.కే. బాలాజీ తదితరులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

బక్రీద్‌కు గట్టి భద్రతా చర్యలు : ఎస్‌పి

శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని, బక్రీద్‌కు గట్టి భద్రతా చర్యలు చేపట్టామని ఎస్‌పి పరమేశ్వరరెడ్డి తెలిపారు. బక్రీద్, తొలి ఏకాదశి పండుగ పురస్కరించుకుని ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతి శాంతి నిలయమని, అన్ని మతాలు ఒక్కటేనని, ఒకరి మనోభావాలను ఒకరు గౌరవించుకుంటూ పండుగలను సంతోషంగా జరుపుకోవాలన్నారు. అడిషినల్ ఎస్‌పి కులశేఖర్ ఆధ్వర్యంలో అన్ని ప్రార్థనా మందిరాల వద్ద కమిటీ సభ్యులతో మాట్లాడి భద్రతాపరమైన అంశాలను చర్చించినట్లు చెప్పారు.

బర్డ్‌లో 'లైవ్' ఆపరేషన్లు

200మంది పైగా వీక్షించనున్న వైద్యులు
30 నుండి ఆపరేటివ్ ఆర్థో ప్లాస్టీ సమ్మిట్

ప్రజాశక్తి - తిరుపతి సిటి

బర్డ్ ఆసుపత్రి చరిత్రలో నూతన అధ్యాయానికి తెర లేవనుంది. జూన్ 30వ తేదీ నుండి జూలై 2వ తేదీ వరకు " ఆపరేటివ్ ఆర్థో ప్లాస్టీ సమ్మిట్ " పేరుతో లైవ్ సర్జరీలు నిర్వహించే కార్యక్రమం నిర్వహించబోతోంది. టీటీడీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి అయ్యాయని ఆసుపత్రి ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్ప రెడ్డి తెలిపారు. బర్డ్ వైద్య సేవలకు ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి వైద్య సేవలు మరింత విస్తతం చేయాలని టీటీడీ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఆపరేటివ్ ఆర్థో ప్లాస్టీ సమ్మిట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

లైవ్ సర్జరీలు ఎందుకంటే...

బర్డ్ ఆసుపత్రిలో ప్రపంచ స్థాయి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. దేశంలోని ప్రముఖ వైద్యులు వచ్చి ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ఇక్కడ జరుగుతున్న అరుదైన, క్లిష్టమైన ఆపరేషన్లను ఆసుపత్రి వైద్యులతో పాటు దేశంలోని ఆర్థో వైద్యులు చూసి అవగాహన పెంచుకోవడానికి ఈ సమ్మిట్ ఉపయోగపడుతుంది. మూడు రోజుల పాటు జరిగే ఈ సమ్మిట్ లో దేశంలోని టాప్ 20 ఆర్థో వైద్య నిపుణులు లైవ్‌లో సర్జరీలు చేస్తారు. ఇప్పటిదాకా నమోదు చేసుకున్న సుమారు 200 మంది వైద్యులు బర్డ్ ఆసుపత్రి లోని ఆధునిక ఆపరేషన్ థియేటర్లో జరిగే సర్జరీలను ఫార్చ్యూన్ గ్రాండ్ రిడ్జ్ హెూటల్ లో వీక్షిస్తారు. సర్జరీకి సంబంధించి తమకు తెలియని విషయాలను సర్జరీ చేస్తున్న ప్రముఖ వైద్యులను అడిగి తెలుసుకోవచ్చు. బర్డ్ చరిత్రలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి వైద్యుల నుండి వచ్చిన స్పందన దష్ట్యా స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కూడా కల్పించాలని బర్డ్ ట్రస్ట్ నిర్ణయించింది. డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ దీపక్ పర్యవేక్షణలో సమ్మిట్ ఏర్పాట్లన్నీ

పూర్తి అయ్యాయని డాక్టర్ రాచపల్లి రెడ్డెప్ప రెడ్డి తెలిపారు. ఫార్చ్యూన్ గ్రాండ్ రిడ్జ్ హెూటల్ లో జూన్ 30 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి సమ్మిట్ ను ప్రారంభిస్తారు. జేఈవో సదా భార్గవి పాల్గొంటారు.

అన్నమాచార్యలో మొదటి గ్రాడ్యుయేషన్ డే

హాజరైన జేఎన్టీయూ వీసీ రంగ జనార్ధన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

తిరుపతి - కరకంబాడి మార్గంలోని శ్రీ అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల(అటానమస్)లో మొదటి గ్రాడ్యుయేషన్ డే ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జవహర్లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటీ అనంతపురం ఉపకులపతి రంగ జనార్ధన ముఖ్య అతిథిగా హాజరై గ్రాడ్యుయేషన్ డే సందేశాన్ని పట్టభద్రులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.నాదముని రెడ్డి మాట్లాడుతూ 2022-23 విద్యా సంవత్సరంలో 529 మంది విద్యార్థినీ విద్యార్థులు వివిధ ఇంజనీరింగ్ విభాగాల్లో పట్టభద్రులయ్యారన్నారు. ఇందులో 375 మంది డిస్టింక్షన్ లో పాస్ అయ్యారన్నారు. కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 350 మంది విద్యార్థులు బహుళ జాతి కంపెనీలలో ఉద్యోగాలు పొంది వారి జీవితంలో నూతన శకాన్ని ప్రారంభించారన్నారు. కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ గంగిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఒక వ్యక్తిని ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి ఉపయుక్తమైనది విద్య మాత్రమే అన్నారు. అనంతరం పట్టబద్రులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నామిని బి. ఈశ్వర్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్, గవర్నమెంట్ బాడీ సభ్యులు సి. ఎల్లారెడ్డి, కళాశాల వివిధ విభాగాధిపతులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.